08ATP20_08ATP20.qxd 20-04-2025 PM 11:54 Page 1



## ఉచిత వైద్య శిబిరమునకు విశేష స్పందన

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త



రోగులకు వైద్యాన్ని అందిస్తున్న డాక్టర్

స్పందన హాస్పిటల్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత జనరల్ సర్జరీ వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ నేతాజీ లాప్రోస్కోపిక్ సర్జన్ వారి ఆధ్వర్యంలో 94 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు అందించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశామని వారు తెలిపారు. అదేవిధంగా షుగర్ బీపీ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించామని తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనుమతి వచ్చిన వారికి పూర్తిగా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉచిత పథకాలు లేని పేద ప్రజలకు రాయితీ ధరలలో ఆపరేషన్లు కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హెర్నియా, హైడ్రోసిల్, థైరాయిడ్, రొమ్ములో గడ్డలు, అల్సర్, ఫిస్టులా, ఫైల్స్ అపెండిక్స్, గాల్ బ్లాడర్ లో రాళ్లు, శరీరంపై గడ్డలు మొదలైన వాటిని పరీక్షించి చికిత్సలు కూడా అందించడం జరిగింది అని తెలిపారు. అత్యంత నైపుణ్యంతో లాప్రోస్కోపిక్ సర్జరీలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఇటువంటి శిబిరం ఉచితంగా నిర్వహించడం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది దిల్దార్, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణ రూరల్ పరిధిలోని నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఉదయం 11. 30 గంటలకు నుండి మధ్యాహ్నం 1.30 వరకు పట్టణంలో బత్తలపల్లి రోడ్డు మార్కెట్ యార్డ్ నందు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం అధ్యక్షతన నిర్వహించినట్లు డి ఈ ఈ లక్ష్మీ నరసింహ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యులు అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మి, హాజరుకానునట్లు డి ఈ ఈ లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక విద్యుత్ అదాలత్ ద్వారా ప్రతి వినియోగదారుడు పరిష్కారం కానీ సమస్యలను వ్రాతపూర్వకంగా ఫిర్యాదు ద్వారా తెలియపరచి సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ అధికారులు నాగభూషణం, కొండారెడ్డి, జానకిరామ్, అందుబాటులో ఉంటారని ప్రత్యేక విద్యుత్ అదాలత్ ద్వారా ప్రతి వినియోగదారుడు సమస్యలను పరిష్కరించుకోవాలని వారు కోరారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ పట్ల ఎస్ టి యు హర్షం

పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో డీఎస్సీ నియామకల ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల ఎస్టియు శ్రీ సత్యసాయి జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ డీఎస్సీ నియామకాల వల్ల వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధ్యాయులుగా అవకాశం లభిస్తుందని ,అలాగే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలపడుతుందని హర్షం వ్యక్తం చేశారు .ఇదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఇందుకోసం తీవ్రంగా కృషి చేసిన మానవనుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ని ఎస్టియు నాయకులు అభినందించారు. డీఎస్సీ నియామకల పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో జిల్లా కార్యదర్శులు సంపత్ కుమార్, వెంగం నాయుడు, రవిచంద్ర మరియు మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు ,శివయ్య, శంకర్ నారాయణ ,సుధాకర్, కిష్టప్ప చెన్ననాయక్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ,శ్రీనివాసులు ,రమేష్ రామచంద్రరాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ అదాలత్ లో సమస్యలు పరిష్కరించుకోండి

బత్తలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవా ర్త

మండలంలో విద్యుత్కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే విద్యుత్ అదాలతో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని ట్రాన్స్కో శివయ్య ప్రజలకు సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ధర్మవరం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ ను సోమవారం నిర్వహిస్తున్నా రన్నారు. సోమవారం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పట్టణంలోని మార్కెట్ యార్డు సబ్ స్టేషన్ లో నిర్వహిస్తున్నారన్నారు. ఈ అదాలతో విద్యుత్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని సభ దృష్టికి తీసుకు వస్తే చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు రామమోహన్ రావు, సాంకేతిక సభ్యులు అంజనీకుమార్, స్వతంత్ర సభ్యురాలు విజయలక్ష్మి లు పరిష్కారం చూపుతారన్నారు. ఈ అదాలత్లో ధర్మవరం సబ్డివిజన్ పరిధిలోని ధర్మవరం టౌన్1, ధర్మవరం టౌన్2, ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి సెక్షన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు, సిబ్బంది ఈ అదాలత్కు హాజరవుతున్నారని, విద్యుత్ వినియోగదారుల పరిష్కారము కాని సమస్యలు వ్రాత పూర్వక ఫిర్యాదు ద్వారా తెలియబరిచి వారి సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా కోరుచున్నామన్నారు.

## నీటి తోట్టెలను ప్రారంభించిన సర్పంచ్ మల్లెల వనిత

బ్రహ్మసముద్రం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల పరిధిలో సంతేకొండాపురం పంచాయతీ పరిధిలో కొనాపురం. గ్రామము నందు రాష్ట్ర ప్రభుత్వం పశువుల నీటి దాహార్తి తీర్చేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 33. 500 ల రూపాయల వ్యయంతో నిర్మించిన 14 పశువుల త్రాగునీటి తోట్టెలను పూర్తి చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య మంత్రి నారాంచంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు వేడుకలను గనంగా నిర్వహించి అనంతరం నీటి తోటలను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ మల్లెల వనిత టిడిపి నేతలు మాజీ ఎంపీ టీసీ కరెగౌడ్ వార్డ్ మెంబర్ అనసూయ.పోస్ట్ కరెగౌ డ్.కమిటీ చైర్మన్ సోమశేఖర్ డీలర్ నల్ల మల్ల.మాజీస్కూల్ కమిటీ చైర్మన్ కరెగౌడ్.పాపంపల్లి నాగరాజు.మల్లికార్జున .ప్రకాష్.టిడిపి.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలి బూడిదవుతున్న గడ్డివాములు

డి.హిరేహాళ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

విద్యుదాఘాతంతో కాలిన గడ్డివాములు డి హీరేహాల్ మండలం బాదనహల్ గ్రామంలో విద్యుత్తు తీగ తెగి గడ్డివాములపై పడడంత నాలుగు పాములు కాలి బూడిద అయ్యాయి. ఆదివారం ఘటన చోటు చేసుకోగా రైతులు, గ్రామస్తులు విద్యుత్తు శాఖ సిబ్బందికి సిబ్బందిని చరవాణి ద్వారా సంప్రదించగా సకాలంలో స్పందించడం లేదని వాపోయారు. ఈ గడ్డివాములకు నిప్పంటుకున్న ఘటనలో రైతులు ఉర్తాల్ గంగాధర, మంజునాథ్,లక్ష్మీదేవి కి చెందిన పశుగ్రాసం కాలిపోవడంతో రూ. 2 రెండు లక్షల దాకా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన తెలుసుకున్న తెదేపా మండల బూత్ కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి రాయదుర్గం అగ్నిమాపక దళం సిబ్బందికి చరవాణి ద్వారా సమాచారం అందించడంతో వారు వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఇతర రైతుల వాములకు వ్యాపించకుండా అదుపు చేశారు.

## సి ఎం చంద్రబాబు కు జన్మదిన శుభాకాంక్షలు

గుమ్మఘట్ట,ఏప్రిల్ 20,ప్రభాత వార్త



చిన్నకృష్ణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభా సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నకృష్ణ సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు 75 సంవత్సరాల వరకు దేవుడు చల్లగా కాపాడాడు ముందు కూడా దేవుని ఆశీస్సులు దీవెనలు తో నిండు నూరేళ్ళు ఆరోగ్యం ఆయుస్సు తో ప్రజలు కొరకు శ్రమిస్తు బాగుండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

అమరాపురం ఏప్రిల్ 20ప్రభాతవార్త



ఉచితంగా మందులు పంపిణీ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైద్య ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలకు విచ్చేసి డాక్టర్ల వద్ద వైద్య సేవలను పొందారు. ఈ వైద్య శిబిరానికి శ్రీ వ్యాధి నిపుణులు యూనిటీ హెల్త్ కాంప్లెక్స్ చిత్రదుర్గ డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్, శస్త్ర చికిత్స నిపుణులు సుశ్రుత నర్సింగ్ హోమ్ పావగడ, చెవులు, గొంతు, ముక్కు వ్యాధి నిపుణులు శ్రీదేవి హాస్పిటల్ తుంకూర్ డాక్టర్ సౌమ్య సంతోష్ పావగడ వైద్యుడు ఓంకార్ నాయక్, వీరిచే రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. చిత్రదుర్గం డాక్టర్ జ్యోతి విజయ్ కుమారి బృందం ఆధ్వర్యంలో ఉచితంగా మందులను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మంత్రి కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజు, రమేష్, శ్రీనివాస్ మూర్తి. పద్మరాజు జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



చంద్రబాబు జన్మదిన వేడుకలు దృశ్యం

అమరాపురం ఏప్రిల్20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి అనంతరం భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి శివరుద్రప్ప జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, జయ కుమార్ ,మారుతి ప్రసాద్ దాదాపీర్ , మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి ,డీలర్ తిప్పేస్వామి ,సీనియర్ నాయకులు రఘు, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి అగ్రహారం నవీన్, మాజీ ఎంపీటీసీ గురు సిద్ధప్ప, నాగోనపల్లి మంజునాథ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు నాగరాజు, తమ్మడేపల్లి టిడిపి కన్వీనర్ హనుమంతరాయ, చెన్నప్ప,పీల్డ్ అసిస్టెంట్ మంజు, ప్రదీప్ రెడ్డి, రంగారెడ్డి, గౌడ, డీలర్ స్టూడియో హనుమంతు ,క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, శివకుమార్, యువ నాయకుడు మంజు యాదవ్ తదితరులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల



శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం ఏప్రిల్20 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీ చోళమాంబ దేవి దేవాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పాల్గొని అమరాపురం మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్ కుమారుని నామకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా దేవాలయంలో విశేష పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు,నాగోనపల్లి మంజునాథ్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజు,డీలర్ తిప్పేస్వామి ,స్టూడియో హనుమంతు,చన్నప్ప,చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## నీటి రంగులతో చంద్రబాబు చిత్ర పటం

రామగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఏప్రిల్ 20న మన రాష్ట్రానికి మార్గదర్శకుడైన విశిష్ట నాయకుడు, అభివృద్ధి పురస్కర్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని, పేరూరు గురుకుల చిత్రకళా ఉపాధ్యాయుడు శ్రీరాములు, నీటి రంగులతో ఆయన చిత్రాన్ని ఆవిష్కరించారు.

## వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం నాగలాపురం గ్రామంలో జరిగిన సిరేకోళం వారి పెండ్లి పిలుపుమేరకు ఆ సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సంక్షేమ సేవా సమితి ఉప కార్యదర్శి నాగలాపురం నారాయణస్వామి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు ఎస్.ముక్తానంద, సుజాతలను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కనేకల్లు పట్టణంలోని కెసిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన జోళ్ళ వారి వివాహ వేడుకల్లో జోళ్ళ పద్మావతి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు పెళ్లి వేడుకలకు హాజరై నూతన దంపతులు సాయి కిరణ్, శిరీష లను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో ఆర్టీవో వరప్రసాద్, వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయ వెంకటేశులు, బోయపాటి ప్రకాష్, సభ్యులు విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, రామాంజనేయులు, జక్కల వడికి హనుమంతప్ప, తిమ్మయ్య, మాజీ ఎంపీటీసీ గుండ్లపల్లి వెంకటేశులు, సంగప్ప, గోవిందు, యుగంధర్, రమేష్, మల్లికేతి మరిస్వామి, మిత్రులు మారంపల్లి నాగరాజు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

కనేకల్లు, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త)

మండలకేంద్రం లోని సాయి నగర్ కు చెందిన రమణ (33)అనే వ్యక్తి గుండె పోటుతో మృతి చెందాడు. మృతుడు తండ్రి తెలిపిన మేరకు వివరాలు ఇలాఉన్నాయి నాకుమారుడికి శనివారం చాతిలో నొప్పి రావడంతో మదనపల్లి ప్రవేటు వైద్య శాలకు తరలించగా అక్కడ ఛాతి నొప్పి మరింత పెరగడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకోని వెళ్లాలని వైద్యులు చెప్పడంతో మార్గమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. మృతుడు బీఈడీ చేసాడు డీస్సీ కి ప్రిపేర్ అవుతున్నాడు అని తల్లిదండ్రులు వాపోయారు టీచర్ ఉద్యోగం సాధిస్తాడని అనుకుకొంటే గుండెపోటుతో మృతిచెందాడని తల్లిదండ్రులు వారి సమీప బంధువులు దుఃఖసాగరంలో మునిగారు వారి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు తెలిపారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

-బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ కేశవనాయక్

ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మూడ్ కేశవనాయక్

అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ కేశవనాయక్ కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది అంగన్వాడీలు 6 సంవత్సరాలలోపు పిల్లలు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు ఎనలేని సేవలందిస్తున్నారన్నారు. చాలీచాలని జీతాలతో రోజుకు 6 గంటలకుపైగా పనిచేస్తూ ప్రభుత్వాలు అప్పజెప్పే ఇతరత్రా పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. కొన్ని ప్రాజెక్టుల్లో ఏసీడీపీవోలు, సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాల తనిఖీల పేరుతో ఉద్దేశపూర్వకంగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను టార్గెట్చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. దీనివల్ల అ ంగన్వాడీలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారన్నారు. పై అధికారులు అంగన్వాడీలను వేధిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## నేడు యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ పుట్టపర్తి,

పుట్టపర్తి, ఏప్రిల్, 20, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, (పిజిఆర్ఎస్) ) కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మండలంలో ఘనంగా చంద్రబాబు జన్మదినం



కేక్ తినిపిస్తున్న దృశ్యం

పుట్టపర్తి రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం కేకును కోసి తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు సోమకోటి ఆదినారాయణ, శ్రీరామి రెడ్డి , పుల్లప్ప, కప్పల బండ సర్పంచ్ చిన్న పెద్దన్న , ఎంపీటీసీ లెక్కల గోపాల్ ముమ్మినేని వెంకట రాముడు పాల్గొన్నారు. అనంతరం పుట్టపర్తి తెలుగు యువత నాయకులు జయ ప్రకాష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం యనమల పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు ,బ్రె డ్లు పంపిణీ చేశారు . కప్పల బండ గ్రామ సచివాలయం ముందు సర్పంచ్ చిన్న పెద్దన్న, లెక్కల గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటం ముందు , కేకు కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు రిటైర్డ్ టీచర్ శివయ్య, మాజీ సర్పంచ్ ,కిలారి చంద్రశేఖర్, విశ్వనాథ్ ,ఎం చంద్రశేఖర్, శ్రీనివాసులు, డీలర్ నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెడపల్లి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి ఉంచి కేకు కోశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మురారి, బుగ్గపల్లి సుభాష్, బొమ్మయ్య, రంగప్ప, మహేష్, హేమాద్రి సతీష్, తదితరులు పాల్గొన్నారు. అంతేకాక మండలంలో పలుచోట్ల, సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం నాయకు సేవా కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రాహ్మణులపై దాడులు చేస్తే సహించేది లేదు



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న బ్రాహ్మణుల సంఘం నాయకులు డా.బి.కె.సుందర్, ప్రకాష్రావు, బి.కె.బి.ఎన్.మూర్తిలు

బళ్లారి, ఏప్రిల్20, ప్రభాతవార్త

బ్రాహ్మణులపై జరుగుతున్న దౌర్జన్యాలు, దాడులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం నియంత్రించకపోతే తాము పోరాటం చేపట్టాల్సి వస్తుందని బళ్లారి బ్రాహ్మణుల సంఘం హెచ్చరించింది. నగరశివారులోని శంకరమఠంలో ఆదివారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన సంఘం గౌరవాధ్యక్షులు డా.బి.కె.సుందర్, అధ్యక్షుడు ప్రకాష్రావు, కార్యదర్శి బి.కె.బి.ఎస్.మూర్తిలు మాట్లాడుతూ జనసంఖ్య దృష్ట్యా అల్ప సంఖ్యాకులుగా ఉన్న బ్రాహ్మణులపై ఇటీవల దాడులు పెరుగుతున్నాయని, తమ సమాజాన్ని కించపరిచేవిధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఇంజనీరింగ్ ప్రవేశ (కే సెట్) పరీక్ష రాసేందుకు వెళ్లిన బ్రాహ్మణ కులానికి చెందిన విద్యార్థుల జనివారం తీయించి పరీక్ష రాయించారని, అది తీయని వారికి పరీక్ష రాయించేందుకు అవకాశం కల్పించలేదన్నారు. దీనిని తాము ఖండిస్తున్నట్లు చెప్పారు. పరీక్షకు అవకాశం కల్పించని విద్యార్థులకు తిరిగి పరీక్షలు రాసేందుకు పరీక్షా మండలి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. జనివారం తీయించిన వారికి సస్పెండ్ చేస్తే చాలదు, వారికి కఠిన శిక్ష విధించాలని, లేనిపక్షంలో తాము వీధిలోకి వచ్చి పోరాటం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో జరిగిన కులగణన పూర్తిగా అవైజ్ఞానంతో కూడుకున్నదని, రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణుల సంఖ్య 15 లక్షల దాకా ఉన్నదని, అందులో పేర్కొన్నారు. వాస్తవంగా ఆ సంఖ్యకు హెచ్చుగానే ఉన్నదని తెలిపిన వారు లెక్కింపుకు తమ ఇళ్ల వద్దకు రానేలేదని, కులగణన చేశారు అనడంలో నిజంలేదని, దీనిని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపిన వారు, దీనిని జారీలోకి తీసుకోరాకూడదన్నారు. తమ సమాజానికి చెందిన వారెందరో వంట చేసేవారుగా, పురోహితులుగా వివిధ అనేక వృత్తుల్లో ఉన్నారని, ఆర్థికంగా వెనకబడ్డారని, ఇటువంటి వారికి ఉద్యోగం, విద్యా రంగాల్లో రిజర్వేషన్ కల్పించేందుకు ఈడబ్ల్యూఎస్ జారీలోకి తెచ్చినా ఉపయోగం జరగడంలేదన్నారు. ఉద్దేశపూర్వకంగా తమ సముదాయానికి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. బళ్లారిలో 25 వేల మందికిగానూ కేవలం 30 మందికి మాత్రమే ఇటువంటి సర్టిఫికెట్లు ఇచ్చారని, అదీ విద్యాభ్యాసానికి సంబంధించి మాత్రమే కేటాయించారన్నారు. ఈ కేటగిరిలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, ఇచ్చిన సర్టిఫికెట్లు కూడా ఒక సంవత్సరం వ్యవధికి మాత్రమే ఇచ్చారని, అలాగే ఇతర జాతులకు ఐదు సంవత్సరాల వరకు వర్తించేలా ఇవ్వడం చూస్తే తారతమ్యత కనపడుతుందని చెప్పారు. మే 1, 2వ తేదీల్లో నగరంలో ఆదిశంకరాచార్య జయంతి కార్యక్రమాన్ని ఆచరిస్తున్నట్లు తెలిపిన వారు, మే 1వ తేదీన సాయంత్రం శోభాయాత్ర జరుగుతుందని, సత్యనారాయణపేట నుంచి సభాపతి స్ట్రీట్లోని శంకరమఠం వరకు వివిధ కళా బృందాలతో ఊరేగింపు ప్రదర్శన జరుగుతుందని, మే 2వ తేదీన జయంతి కార్యక్రమంలో పూజ, ప్రవచనాలు, ప్రసాదం వితరణ జరుగుతుందన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



పార్టీ కార్యాలయంలో కేక్ కట్చేసి ముఖ్యమంత్రి జన్మదినాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. భారీ కేక్ను కట్చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడపించగలిగిన సత్తా ఒక్క నారా చంద్రబాబునాయుడికే ఉందని ఆయన మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మోపిడి గోవిందు, నాయకులు ప్యారం కేశవానంద, వేల్పుల శ్రీనివాసులు, బి.సి.మారెన్న, సి.నాగేశ్వరరావు, సి.గోవిందు, యర్రగుంట్ల వెంకటేష్, పెద్దముష్టూరు బోస్, కొంకా సిద్ధప్ప, చందా రాము, ఎం.వరప్రసాద్, కె.ఖలంధర్, ఎం.రామాంజినేయులు, పి.నిరంజన్గౌడ్, చేజాల ప్రభాకర్, మీనుగ రవి, బోయ సుంకన్న, నిమ్మల ప్రసాద్, రహంతుల్లా, శంకర సుదర్శన్, క్రిష్ణ, రామకృష్ణ, రఫీక్, రఘు, బి.గోపాల్, నారాయణస్వామి, కుమారస్వామి, శ్రీనివాసులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలు-నివారణోపాయాలపై అవగాహన తప్పనిసరి

-విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య



అగ్నిప్రమాదాలపై డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పిస్తున్న విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య

ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

అగ్నిప్రమాదాలు సంభవించినపుడు వాటిని నియంత్రించడంపై ప్రతి ఒక్కరూ తప్పక అవగాహన కలిగి ఉండాలని విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య అన్నారు. ఈనెల 14వ తేది నుండి ప్రారంభమైన అగ్నిమాపకశాఖ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం పట్టణంలోని విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం, వర్క్షాపు నిర్వహించి పనిముట్లను ప్రదర్శించి అవి పనిచేసే తీరును వివరించారు. ఈ సందర్భంగా ఎ.భీమలింగయ్య గ్యాస్ సిలెండర్కు మంటలు చెలరేగినపుడు తక్షణం చేపట్టాల్సి చర్యలపై అవగాహన కల్పించారు. విద్యుత్ ప్రమాదాలు జరిగే తీరును వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యుత్ ప్రమాదాలపై నీటిని వినియోగించరాదని, పొడి ఇసుకను మాత్రమే వాడాలని, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినపుడు ప్రథమంగా మెయిన్ స్విచ్ ఆఫ్ చేసిన తరువాత సంబంధిత ఫైర్ను ఆర్పడానికి ప్రయత్నించాలన్నారు. విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లు, తీగలపై అత్యవసర పరిస్థితులలో కార్బన్ డై ఆక్సైడ్ ఎక్స్టింగిషర్ను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాన దెబ్బకు చీకటి, పాము కాటుకు మహిళ గురి

విడపనకల్లు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సుబ్బలక్ష్మి కాలనీలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి వీచిన గాలివాన కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోగా, అదే సమయంలో నివాసితురాలు వడ్డే రామ లక్ష్మీ (వయసు తెలియరాలేదు) పాము కాటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, రామ లక్ష్మీ ఇంటి ఆవరణలో మంచం వేసుకొని కూర్చున్నారు. గాలి వర్షం కారణంగా చీకటిగా ఉండటంతో ఆమె చుట్టూ ఏం జరుగుతుందో గమనించలేకపోయారు. ఈ సమయంలోనే ఒక విషపూరితమైన పాము ఆమెను కాటేసింది. వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు టార్చ్ లైట్ల సహాయంతో ఆమెను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం రామ లక్ష్మీని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గాలివాన కారణంగా ఏర్పడిన చీకటి పరిస్థితులు ప్రమాదానికి కారణమయ్యాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో పాముల సంచారం ఎక్కువగా ఉంటుందని, ఇలాంటి వాతావరణ పరిస్థితుల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రి వేళల్లో బయట తిరిగేటప్పుడు టార్చ్ లైట్ వంటి వెలుతురు సాధనాలను ఉపయోగించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

నియోజకవవర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ర్యాలీగా ప్రభుత్వాసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొండన్న, చాబాల ఎర్రిస్వామి, ప్యాపిలి నాగేంద్ర, మండి ఎర్రిస్వామి, వలి, అనంత, సుధాకర్, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**రూపానాయక్ తండాలో**...మండలంలోని రూపానాయక్ తండాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు పార్టీ సీనియర్ నాయకులు, బంజారా జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జరుట్ల రాంపురం, వెంకటాంపల్లి చిన్నతండాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంజారాలు పాల్గొన్నారు.

రూపానాయక్ తండాలో జరిగిన వేడుకల దృశ్యం →



06ATP20_06ATP20.qxd 20-04-2025 PM 11:57 Page 1



## ఘనంగా ఏకలవ్యుడి విగ్రహావిష్కరణ




సమావేశంలో మాట్లాడుతున్న ఎరుకుల సంఘం నాయకులు

**కంబదూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**



నూతనంగా ఏర్పాటు చేసిన ఏకలవ్యుడి విగ్రహం

కంబదూరు మండల కేంద్రం లోని పాత పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య విగ్రహానికి, ఆదివార కంబదూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచి ఎరుకుల పద్మావతమ్మ, ఎరుకుల సేవా సంఘం మండలాధ్యక్షుడు ములకనూరు ఎరు కుల సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలపర్తి శ్రీనివాస చక్రవర్తి, జిల్లా అధ్యక్షుడు సాకే రాజశేఖర్ లు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు పాలపర్తి శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో మారుమూల మండలమైన కంబదూరు లో ఏకలవ్య విగ్రహాన్ని నెలకొల్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏకలవ్యుడు కొండ జాతికి చెందిన వ్యక్తి అని, ద్రోణాచార్యుని శిష్యుడిగా ఉండి విలువిద్య సాధన చేసి గొప్ప విలుకాడిగా తయారయ్యాడని అన్నారు. తనకు విద్యనేర్పిన గురువు ద్రోణుడికి తన బొటన వ్రేలును గురుదక్షిణగా ఇచ్చి గురుభక్తిని చాటుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జడ్పిటీసీ గుద్దెళ్ల నాగరాజు, మండల కన్వీనర్ హనుమంత రాయుడు , గంగాధర, మరియు ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల కన్వీనర్ డాబా రమేష్, ఉపాధ్యక్షుడు గోపాల్ ,ఎరుకల కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**కంబదూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

కంబదూరు మండల పరిధిలో తిమ్మాపురం జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 2014-15 సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులును ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి కుటుంబానికి చేయూత



నివాళులు అర్పిస్తున్న తోటి విదవ్యార్థులు

**బెలుగుప్ప, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో ఎస్సీ కొత్త కాలనీలో నివసిస్తున్న ఆర్ఎస్. సురేష్ మృతి చెందడంతో 1994-95 విద్యార్థులు చిత్రపటానికి నివాళులు అర్పించారు. సోమశేఖర్ తన మిత్రుడు చనిపోవడంతో సోమశేఖర్ తల్లి అనంత 50వేలు రూపాయలు, రూ.3వేలు నిత్యావసర సరుకులు ఆర్ఎస్.సురేష్ భార్య ప్రశాంతికి అందజేశారు. ఇతనికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారని, మరల ఏమైనా అవసరం ఉంటే ఆర్థిక సాయం కూడా చేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు నాగరాజు, అమర్‌నాథ్, అనిల్‌కుమార్, శివరుద్ర, జయరామిరెడ్డి, మహ్మద్ రఫి పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



చంద్రబాబు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

**రామగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

మండలంలోని పలు చోట్ల సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. రామగిరి టిడిపి కార్యాలయంలో పేరూరు, నసనకోట బాలికల గురుకుల పాఠశాలలోనూ, నసనకోట గ్రామంలో కేక్‌కట్ చేసి చంద్రబాబు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని ఆయన ఉన్నంత వరకు చంద్రన్న వెంటనే నడుస్తామని రాష్ట్రాభివృద్ధే ఆయన లక్ష్యమన్నారు. ఆయన నిరంతర శ్రామికుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మూర్తి నాయుడు, సుధాకర్, మారుతీ ప్రసాద్, లక్ష్మినారాయణరెడ్డి, శ్రీధర్‌నాయుడు, వడ్డి సుబ్బు, మాజీ సర్పంచు శ్రీనివాసులు, బాలరాజు పాల్గొన్నారు.

## వాహనముల బహిరంగ వేలం

**కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన 05 ద్విచక్ర వాహనాలను మరియు 01 కారుని, మొత్తము 06 వాహనాలను ఈ నెల 23.04.2025 వ తేదిన ఉదయం 11.00 గంటల సమయములో ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, అనంతపురం గారి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణము నందు బహిరంగ వేలము వేయబడును. కావున ఆసక్తి కలవారు ద్విచక్ర వాహనాలకు 1000 / రూపాయలు మరియు కారుకి 3000/ రూపాయలు వేలం పాడుటకు ఎంట్రీ రుసుమును చెల్లించి మరియు ఆధార్ కార్డు తో వేలము నందు పాల్గొనవచ్చు అని తెలియజేయుచున్నాము

## చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ

**కనేకల్లు ప్రభాతవార్త ఏప్రిల్ 20**

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా కణేకల్ క్రాస్ ఆర్ డి టి హాస్పిటల్లో బ్రెడ్ పండ్లు పంపిణీ చేసిన మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, సొల్లాపురం శేషప్ప, రైస్ మిల్ చంద్ర, కిష్టా, నాగరాజు, మారుతి ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరు గౌరవ స్వీట్లు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## అట్టహాసంగా రొద్దం నుండి పావగడకు పాదయాత్ర

- కొబ్బరికాయ కొట్టి పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మంత్రి సవిత బి.కె పార్థసారథి



పాదయాత్రలో పాల్గొన్న మంత్రి సవిత బి.కె పార్థసారథి

**రొద్దం ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోనుండి దాదాపు 5వేల మంది జనాభాతో శ్రీరామ భక్త మండలి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి మాల ధరించిన స్వాములు భక్తులు అందరూ కలిసి రొద్దం పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పావగడ శనీశ్వర స్వామి ఆలయానికి ఆదివారం పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు ముందుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథిలో కొబ్బరికాయలు కొట్టి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు ఉదయం 5 గంటల నుండి గిరీష్ స్వామి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి సవితకు పార్లమెంట్ సభ్యుడు బి.కె పార్థసారధికు తీర్థ ప్రసాదాలు అందజేశారు రుద్దం పురవీధులలో మండలం పరిధిలోని ప్రజలతో కిక్కిరిసిపోయింది ఎక్కడ చూసినా జైశ్రీరామ్ అంటూ మారుమోగింది ఎంతో భక్తిశ్రద్ధలతో మొక్కుబడి తీర్చుకోవాలని పాదయాత్రలో పాల్గొని శనీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు దారి పొడవునా భక్తులకు మాల ధరించిన స్వాములకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా నీళ్ల ప్యాకెట్లు నిమ్మకాయ నీరు ఏర్పాటు చేయడం జరిగింది ఎక్కడ సమస్యలు తలెత్తకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నరహరి సుబ్బరత్నమ్మ మాధవ నాయుడు చిన్నపయ్య ఈ పవన్ కుమార్ వీరాంజనేయులు అరుణ్ కుమార్ రెడ్డి సిద్దన్న రమణ ఎస్పై నరేంద్ర పోలీస్ సిబ్బంది మాల దరించిన భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రుద్ర పాదాశ్రమము ఆలయ దారిని మంత్రి సవిత పరిశీలించి తొందర్లోనే నివేదికలు తయారు చేయించి ఆలయానికి వెళ్లేదారిని ఏర్పాటు చేస్తామని తెలియజేసింది.

## సీఎం జన్మదిన వేడుకల్లో గర్భిణీలకు సీమంతం

**డి.హిరేహాళ్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

జనం మెచ్చిన నేత జననేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను తెదేపా మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేశులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సీఎం జన్మదిన వేడుకలను పురస్కరించుకుని డి. హిరేహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణం లో ఆహ్లాదకరమైన వాతావరణంలో 25 మంది గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని డి. హిరేహాళ్, ఓబులాపురం, హెచ్ సిద్దాపురం, మలపడగుడి, మడేనహళ్లి, హిర్డెహాళ్ తదితర గ్రామాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో సీఎం బాబు చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అందరికీ కేక్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ మండల కన్వీనర్ మా కాశి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని, 75 ఏళ్ల వయసులోనూ ఆయన ఆలోచనలు విద్యార్థి దశలో కలిగే ఆలోచనల్లాగా కొత్త పుంతలకు పదును పెడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్ల వడ్డే మారెన్న, బి.వి.ఆర్, రాజశేఖర్, బోయ నాగయ్య, తాయ ప్ప జిలాన్, మాకాసి బసవరాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**బీజేపీ మండల కార్యదర్శి తిప్పేస్వామి**

**కనేకల్లు ప్రభాత వార్త ఏప్రిల్ 20**

బిజెపి పార్టీ బలోపేతానికి కనేకల్ మండలం లో నిరంతర కృషి చేస్తామని బిజెపి పార్టీ మండల కార్యదర్శి కురువతే స్వామి అన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీ కొనకొండ్ల రాజేష్ , మాజీ జిల్లా అధ్యక్షుడు సంధి రెడ్డి శ్రీనివాసులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక వసుంధర దేవి రాయదుర్గం అసెంబ్లీ కన్వీనర్ కే హీరోజీరావు కనేకల్ మండలం అధ్యక్షులు కురుబ తిప్పేస్వామి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం నందు కనేకల్ మండలము బ్రహ్మసముద్రం గ్రామ నివాసి అయిన కురుబ నాగరాజు మరియు ఇతని కుమారుడు కురుబ పోతిరెడ్డి మరియు బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామనివాసి అయిన కె పెద్ద హనుమంతప్ప వీరిని జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారని మండల కార్యదర్శి తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కే మల్లయ్య చౌదరి, బీజేవైఎం డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ యు మేఘనాథ్ మరియు బీజేవైఎం మండల అధ్యక్షుడు కే తిప్పారెడ్డి సీనియర్ నాయకులు మీసాల రవికుమార్, కే అరుణమ్మ, జి ఎర్రి స్వామి రెడ్డి, మాల్యం నాగరాజు గౌడు, బోయ పెన్నప్ప . పొన్నూరు స్వామి పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు అని తెలిపారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు



రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు



చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆరోగ్యంగా జీవించాలని ఆ దేవున్ని కోరుకోవడం జరుగుతుందని సోమల దొడ్డి ఎంపీటీసీ లక్ష్మీ విశ్వనాథ్, మండల ప్రధాన కార్యదర్శి పాములాయి రఘు, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, నీటి సంఘం అధ్యక్షులు రామ్మోహన్, డీలర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు బాబు, రామకృష్ణ, సాయినాథ్, రవీంద్ర, వెంకటరత్నయ్య,సుబ్బారావు, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, రాంబాబు తెలిపారు. ఆదివారం అనంత రూరల్ మండలం పాములాయి గ్రామంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ముందుగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరో పాతికేళ్లు రాష్ట్రానికి సేవలుఅందించాలన్నారు. రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం సభ్యత్వం నమోదు చేసుకున్న టిడిపి నాయకులకు కార్యకర్తలకు సభ్యత కార్డులు పంపిణీ చేశారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు

**గుత్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటుగా, గ్రామీణ ప్రాంతాలలో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు... యేసు ప్రభువును శిలువ వేసిన అనంతరం మూడు రోజుల తర్వాత ఆయన పునరుద్ధరణను పురస్కరించుకొని చర్చిలలో వారు ప్రత్యేక ప్రార్థనలు గావించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుప్రభు బోధనలను వినిపించారు. మూడు రోజులపాటు క్రైస్తవులు ఉపవాసాలు నిర్వహించారు

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**గుత్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**



సీఎం జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో మరియు గ్రామీణ ప్రాంతాలలో, ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఆయన మరో 20 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందజేశారు..ఈ కార్యక్రమంలో కన్వీనర్లు బదిలీవళి ఎంకే చౌదరి నాయకులు సోమశేఖర్ ప్రతాప్ రమేష్ ఇషాక్ కళ్యాణి దిల్కాసేన వేణుగోపాల్ రామకృష్ణ శ్రీనివాస యాదవ్ వీరన్న ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



అగ్ని ప్రమాదాలపై ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

ఈ నెల 14 నుండి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్స వాలు ఆదివారంతో ముగిశాయి. ఆర్టీసీ డిపో నందు మాక్ డ్రిల్ నిర్వహించారు.డిపోలో పనిచేసే డ్రైవర్లు,కండక్టర్లు,కార్మికులకు అగ్ని ప్రమాదాలు నివారణ పై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి ఇన్.అశ్వర్థ మాట్లాడుతూ వాహనం పై భాగంలో విద్యుత్ వైర్లు అడ్డంగా పడి ఉంటే అందులోనే ఉండాలని,మెటల్ భాగాన్ని తాకరాదని సూచించారు. ఏసీ బస్సులలో త్వరగా మంటలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, ప్రయాణికులను అప్రమత్తం చేసి అగ్ని నిరోధక పరికరాల ద్వారా మంటలను ఆర్పాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది చిన్న వెంకటరాముడు,ప్రతాప్ నాయక్, లోకేశ్వర రెడ్డి,గద్దల రమేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పేరు మీద ప్రత్యేక ప్రార్థనలు



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**గుంతకల్లు ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా ఆదివారం ఆయన పేరు మీద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్, యువ నాయకులు అనిల్ కుమార్ గౌడ్ లు మిషనరీస్ ఆఫ్ చారిటీ మదర్ థెరిసా ఆలయం లో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు.ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ముక్కన్నగారి రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ లక్ష్మణరావు,నాయకులు గిడ్డయ్య,బూసి,శీన,36వ వార్డు కౌన్సిలర్ విజయ్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తెదేపా నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ క్రమంలో పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు

ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, సుబ్బారెడ్డి, కసాపురం చిత్తయ్య, క్లస్టర్ ఇంచార్జీలు లక్ష్మీనరసప్ప, భీమరాజు, ఎంపిటిసి వనజాశశిధర్, లాయర్ శివకుమార్, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, మాజీ ఎంపిటిసి లు క్రిష్టప్ప,రాజేంద్ర,నిద్రగట్ట హనుమంతరాయప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి, భర్తకు గాయాలు

-చాబాల రోడ్డు షాషా పంక్షన్‌హాల్‌వద్ద మోపెడ్‌ను ఢీకొన్న ఆటో





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రవల్లిక, గాయపడిన మల్లికార్జున

**ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

పట్టణంలోని షాషా పంక్షన్‌హాల్ ముందు చాబాల రోడ్డులో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన అనంతపురంలోని సర్వజన ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ కింద స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న పొబ్బతి ప్రవల్లిక (31) మృతి చెందగా ఆమె భర్త పొబ్బతి మల్లికార్జున గాయాల పాలయ్యాడు. ఉరవకొండను టీవీఎస్ ఎక్సేల్ మోపెడ్‌లో భార్యాభర్తలిరువురూ కలిసి ఛాయాపురం గ్రామానికి వెళుతుండగా ఎదురుగా ఉరవకొండ పట్టణంలోకి వెళుతున్న ప్యాసింజర్ ఆటో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతురాలి భర్త, కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...

పట్టణంలోని 11వ వార్డులో నివాసముంటున్న నర్సు ప్రవల్లిక తన సోదరుడి వివాహ నిశ్చయ కార్యక్రమంలో పాల్గొనడానికిగాను పుట్టిన ఊరు వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం గ్రామానికి భర్త మల్లికార్జునతో కలసి మోపెడ్‌పై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగి ఆమె అక్కడికక్కడే మృతి చెందగా భర్త మల్లికార్జున గాయపడ్డడు. మృతురాలికి ఇద్దరు పిల్లలు కూతురు మనస్వి, కొడుకు మోక్షిత్ ఉన్నారు. ప్రమాదంలో గాయపడిన భర్త మల్లికార్జున మగ్గం నేస్తూ చీరల వ్యాపారం చేస్తాడని సమాచారం. తల్లి మృతదేహంవద్ద పిల్లలిద్దరూ బోరున విలపించడం అందరినీ కలిచివేసింది. సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు ఘటనపై ఆరాతీసి మృతురాలి భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పెన్నహోబిళ క్షేత్రంలో భక్తులపై తేనెటీగల దాడి

- పిల్లలతో సహా 20 మందికిపైగా ఆసుపత్రిపాలు
- దైవ దర్శనం అనంతరం భోంచేస్తుండగా ఘటన



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

**ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో ఆదివారం మధ్యాన్నం భక్తులపై తేనెటీగలు దాడి చేయగా 20 మందికిపైగా గాయపడ్డారు. బాధితుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి చెందిన ఒక కుటుంబ తమ బంధుమిత్రులతో కలిసి ఉదయం పెన్నహోబిళంకు చేరుకొని లక్ష్మినరసింహస్వామి దర్శనం చేసుకొని మధ్యాన్నం రాతి స్వాగత తోరణం సమీపంలో దిగుడు బావి సమీక్షంలో పొట్టేలు కొట్టి అక్కడే బోజనం వండుకొని తింటున్న సమయంలో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో లేచిన తేనెటీగలు వారిపై దాడి చేశాయి. దీంతో పిల్లాపాపలతో కలిసి వారు అక్కడి నుండి పరుగులు పెట్టగా వెంబడించి మరీ కుట్టాయి. ఆ సమయంలో అటువైపుగా వెళుతున్న ఐస్ క్రీం విక్రయించే వ్యాపారితోపాటు ద్విచ క్రవాహనంపై వెళుతున్న ప్రయాణీకులపైనా తేనెటీగలు దాడి చేశాయి. సమాచారం అందుకున్న 108 వాహనం తేనెటీగల దాడితో గాయపడిన ప్రతాప్, ప్రభాస్, రాజశేఖర్, భాగ్యమ్మ, శ్రీలేఖ, రామాంజినేయులు, జయలక్ష్మి, రాజేశ్వరి, యుగంధర్, మల్లికార్జున, జనార్ధన్, ఐస్ క్రీం వ్యాపారి మల్లికార్జులను ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వారికి ఇక్కడ చికిత్స అందిస్తున్నారు. ఏం జరిగిందో, ఎక్కడి నుంచి వచ్చాయో తెలియదుగాని ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడంతో పరుగులు పెట్టామని బాధితులు తెలిపారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

కె.వి.జెడ్పీ హైస్కూల్‌లో

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించిన దృశ్యం

**ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల కేంద్రంలోని కె.వి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. 1978-79లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 47 సంవత్సరాల తరువాత పాఠశాల వేదికగా కలుసుకొని అలనాటి మధుర స్మృతులను ఒకరినొకరు పంచుకున్నారు. తొలుత సరస్వతి పూజ నిర్వహించిన అనంతరం తమ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన నాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు నాగరాజు శర్మ, దత్తాత్రేయ శర్మ, అక్కులప్ప, హనుమంతప్పలకు పాదపూజ నిర్వహించి శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాల అభివృద్ధి లక్ష రూపాయలు విరాళం అందజేయాలని నిర్ణయించి పాఠశాల ఖాతాలో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన సమ్మేళన కార్యక్రమంలో ఉదయం పరిచయ కార్యక్రమం నిర్వహించి ఎవరెవరు ఇప్పుడు ఎక్కడెక్కడ, ఏఏ వృత్తులు, వ్యాపారాలు చేస్తూ స్థిరపడ్డారో ఒకరినొకరు తమ కుటుంబాల వివరాలు పంచుకున్నారు. అనంతరం అక్కడే విందు భోజనం ఆరగించి జీవింతాతం గుర్తుండిపోయేలా గురువులు, చిననాటి మిత్రులతో కలిసి ఫోటోలు దిగారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

**విడపనకల్లు, ఏప్రిల్ 20 ప్రభాత వార్త :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు విడపనకల్లు మండలం వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు జిల్లా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిర్వహించారు. మండల కన్వీనర్ బి.డి. చిన్న మారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండలంలోని సీనియర్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు గారికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి.డి. చిన్న మారయ్య మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. సీనియర్ నాయకులు హనుమంతు, రామాంజినేయులు మాట్లాడుతూ చంద్ర బాబు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు.

